# "కల్యాణ రేఖలు"

రచన :
శ్రీ నానుబాల రాజగోపాల్.

కోటిలింగానికి నాలుగు పదులు దాటాయి అంటే నలభై అయిదవ పడిలో వున్నాడు. ఇప్పటికీ బ్రహ్మచారే; అలాగని పెళ్లిప్రయత్నాలు మానటంలేదు. నిరాటంకంగా సాగిస్తూనే వున్నాడు.

లింగం వేషధారణలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొంటుయుంటాడు ఇప్పటికీ. ఎందుచేతనంటే కాబోయే పెళ్ళికొడుకు గనక; కోటిలింగాన్ని "లింగం" అని టూకీగా పిలుస్తారు. లింగానిది నొక్కులు జుట్టు, గాలికి ఎగిరిపోతూ వుంటుంది. అందుచేత ఎగరకుండా అంటిపెట్టుకొని వుండడానికి వెసలైజన్ వ్రాస్తూయుంటాడు. మనిషి నలుపు, 'సౌత్ ఆఫ్రికన్' ముక్కులాంటి ముక్కు.

వయస్సుతోబాటు లింగానికి పొట్టపెరిగింది. ఆ పొట్టని క్రిందికి పడనివ్వకుండా బెల్టుతో బంధించి టక్ చేస్తాడు. నిత్యం ఫుల్ టక్‌తోనే వుంటాడు. పాండ్స్‌పౌడర్‌ని కాగితంలో కట్టుకొని జేబులో పెట్టుకొంటూయుంటాడు. చేతిరుమాలులో పౌడర్‌ని మొఖానికి అద్దుకొంటూ యుంటాడు పెళ్ళికొడుకుల లిస్టులో మిగిలిపోయిన పెళ్లికొడుకుగనక;

*

లింగం S S L C పాసయినవెంటనే పాలిటెక్నిక్‌లో చేరిపోయాడు ముందుచూపు వున్నవాడు గనక, లాభదాయకంగా వుంటుందని Civil తీసుకొన్నాడు. అత్తెసరు మార్కులతో POLYTECHNiC అయిందనిపించాడు. అబ్బాయిగారి మెరిట్ కాకపోయినా వజ్రాయుధంలాంటి 'కొండకాపు' సర్టిఫికేట్ వుండడంవలన PWD లో సూపర్‌వైజర్‌అయి కూర్చున్నాడు.

అప్పటినుండే లింగంగారి మాతృమూర్తి గంగా భగీరథి సమానురాలైన సుందరమ్మగారు మా బాబు Civil అంటూ కట్నాల సాగరంలోకి వల విసిరారు.

* * *

ధనలక్ష్మిని - వాళ్ళ నాయనమ్మ ప్రతి పెళ్లిచూపులకి - తన జిగినీ గొలుసు వేసి కూర్చోబెడుతూనే యుంది. ఆమె కూర్చుంటూనేయుంది. ఇచ్చట జిగినీ గొలుసుకి ప్రత్యేకమైన కథ వుంది. ఏమిటంటే - ధనలక్ష్మి నాయనమ్మ చిన్నతనంలో - ఊర్లో ఏ పిల్లకైనా పెళ్లికావాలంటే.... ఆ పిల్ల మెడలో ఈ జిగినీ గొలుసు తగిలించేవారట - అంతే. టక్కున ఆ పిల్లకి పెళ్లి సెటిల్‌అయిపోయేదట. కాని ధనలక్ష్మి విషయంలో; పాపం, అలా పెళ్ళిచూపులకి కూర్చుంటూనేయుంది.

* * *

అన్నవరం మంత్రిగారి ముద్దుల కుమార్తె ధనలక్ష్మి. ఆయన ముద్దుగా 'ధనం' అని పిలుస్తారు. లావుగా బొద్దుగా వుంటుంది. పిల్లది మందగమనం. వట్టి మాట్లాడుతుంది. కాస్త నలుపు.

అన్నవరం మంత్రిగారు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగా వుండేటప్పుడు చాలా సంబంధాలు వచ్చాయి. 60 వేలు కట్నం యిస్తాననేవాడు. కాని హోదాలో వున్న పెళ్లికొడుకు కావాలనేవాడు. గుమస్తాగిరిగాళ్ళను గుమ్మం ఎక్కనిచ్చేవాడు కాదు. చాలా సంబంధాలు వెనక్కి తిరిగి వెళ్లిపోయాయి.


* * *

లింగం 'కొండకాపు' అనగానే కొంతమంది ఆడపిల్లల తండ్రులకు — అతడు ఏ వర్గానికి చెందిన కాపు, అసలు 'కాపా కాదా?' అనే అనుమానం వచ్చి చాలా తీవ్రంగా ఇన్‌వెస్టిగేషన్ చేయటం మొదలుపెట్టారు. ఆ ఇన్‌వెస్టిగేషన్‌లో తేలిన దేమిటంటే 'లింగం' పచ్చి పదహారణాల పిసలైన అసలైన పెద్దకాపని, కాని స్కూల్‌లో చదివేటప్పుడు ఫ్రీ స్కాలర్‌షిప్ దొరుకుతుందనే ఉద్దేశంతో ఆ ఊరి గ్రామ మునసబుగార్ని పట్టి — కాపుకి 'కొండ' అనే తోకని తగిలించి - తహసిల్దార్‌గారిచేత కొండకాపు అనే ముద్ర కొట్టించాడు.

* * *

అన్నవరం మంత్రిగారు ప్రెసిడెంటుగా వుండేటప్పుడే ఆయనకి 25 ఎకరాల పొలం, 30 ఎకరాల మామిడి తోట,

ఎల్లప్పుడూ......
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.



ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం - 4.



మన్నికకు, ఆహ్లాదానికి....

పంజు టెక్స్ వారి

♦ మాస్టర్ ♦ ఫాంటెక్స్

ఫైన్ బనియన్లనే వాడండి.

ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—

దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం 84, విశాఖపట్నం-4.

ఆ ఊర్లోనే పెద్ద భవంతి వుండేవి. కాలక్రమేణా రెట్టింపుకు పెరిగింది ఆస్తి. దీనికితోడు మేనత్తది 25 ఎకరాల పొలం, బంగారం వగైరా. ఆమెకు పిల్లా జెల్లా లేరు. తదనంతరం మేనల్లునిదే ఆ ఆస్తి. ఇకపోతే విదవ అక్క ఆస్తి సుమారు 4 లక్షలపైచిలుక అప్పట్లో. పట్నంలో పెద్ద హోటల్ లాడ్జింగ్ పెట్టి పెద్దకొడుకు సుబ్బారావుకి అప్పగించాడు. రెండవవాడు వెంకటేశ్వర్రావు కంట్రాక్ట్స్ వడ్డీ వ్యాపారం చేస్తూ - ఆయన ఆస్తిని పెంచేస్తున్నారు. ఇక మిగిలిపోయింది ధనలక్ష్మి పెళ్ళి సమస్య.

* * *

లింగం యిప్పటివరకు పెండ్లి కాకుండా వుండిపోయాడంటే ప్రయత్నలోపం కాదు. కేవలం సరయిన సరితూగే నచ్చి మెచ్చే సంబంధం కుదరకనే. ఆరోజులలోనే సదరు లింగంగారు సూపర్‌వైజర్ చేస్తున్నపుడే లింగంగారి జనని సుందరమ్మగారు ఆయన రేటు 25 వేలకి నిర్ణయించారు. అంటే నగదుకూపంలో. ఇకపోతే అడిషనల్‌గా ఇల్లుగాని లేక కనీసం 2 ఎకరములకి తక్కువ కాకుండా పల్లపు పొలంగాని బంగారం వెండి ఇతర లాంచనాలు ష. ర. మామూలే.

సదరు సూపర్‌వైజర్‌గారికి 25 వేలు అడగడం సమంజసంగా లేదు. కనీసం ఇంజనీరయితే ఇవ్వవచ్చును - అని అభ్యంతరాన్ని లేవదీశారు కొంతమంది ఆడపిల్లల తల్లిదండ్రులు. దానికి సుందరమ్మగారు మావాడు కేవలం LME పాసయిన సూపర్‌వైజరే కాదు, I A S కంటె బలమైన 'కొండ కాపు' సర్టిఫికేట్ వుంది. దానికే ఇవ్వవచ్చును మరొక పాతికవేలు, అని వాళ్ళ అభ్యంతరాన్ని ఒక్క పాయింట్‌తో కొట్టిపారేసింది. మారుమాటాడలేక ఆ వచ్చినవాళ్ళు ముక్కుమీద వేలువేసుకొని వచ్చిన దారినే తిరిగి వెళ్లిపోయారు.

సదరు అంశాలని నిబంధనల్ని గుర్తించి సదరు మొత్తాన్ని ఇచ్చే స్తోమతులేనివారు నా ఇంటిగుమ్మంతొక్క నవసరంలేదని ఒక ఆర్డర్‌ను జారీచేసారు, సుందరమ్మగారు. పిల్ల అందంగా వుండి BA పాసయితేనే పాతిక వేలు. ఆ అర్హతలు కొలతలు లేకపోతే— అదనంగా 'డబుల్‌ది రేటన్నట్లు'— అటువంటి ఆడపిల్లల్ని కన్నందుకు అపరాధ సుంకాన్ని చెల్లించుకోవాలి. తల్లి గారి G.O. లోని షరతుల్ని, అంశాలని, నిబంధనలన్ని— అన్నింటినీ తు.చ. తప్పకుండా, మాతృవాక్‌పాలకుడయిన లింగం పాటిస్తూనే వున్నాడు.

సుందరమ్మగారి కోర్కెలను నిబంధనల్ని సవరణల్ని- అన్నింటిని కాచి వడపోసి— కషాయంలాంటి— ఆకర కొన్ని పెళ్లిళ్ళ పేరయ్యలు త్రాగేసి దేశం నలుమూలలకి 'పెళ్ళికూతురుల వేట' ప్రారంభించాడు.

అన్నవరం మంత్రిగారి తల్లి. మేనత్త ఒకరి తరువాత మరొకరు ఈ లోకాన్ని విడిచిపోయారు ధనం పెళ్లి చూడలేకపోయామన్న దిగులుతో. వాళ్లు పోయిన సంవత్సరానికి అన్నవరం మంత్రిగారి చెల్లెలు ప్రాణాలు విడిచింది మేనకోడలు పెళ్లి చూచే అదృష్టం లేకపోయిందనే బెంగతో.

(సశేషము.)

.కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం. 1938

విడి ప్రతి ... 75 పైసలు

సంవత్సర చందా ... రూ. 15-00

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారులుగా చేరండి.

అన్ని హెగ్గిన్‌బాథమ్స్ బుక్‌స్టాల్సులో దొరుకును.

* కథాంజలి *

నెం. 10, మురుగేశ మొదలివీధి,

మదరాసు - 600 079.

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali St., Madras-600 079

Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600 001.